సంక్షేమ పాలనను ఆశీర్వదించండి


దక్కిలి: సమావేశంలో మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి


కోట: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్


గూడూరురూరల్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కోరారు. మండలంలోని చెందోడు పంచాయతీలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ నాయకులు, వలంటీర్లు, గృహసారథులతో కలసి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డీ మాధవీలత, నాగూర్‌రెడ్డి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, పరంధామరెడ్డి, రామచంద్రారెడ్డి, జయచంద్రారెడ్డి, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బావితరాల భవితకు పునాది దిశగా అడుగులు

చిట్టమూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బావితరాల బంగారు భవితకు పునాది వేసే దిశగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పేర్కొన్నారు.అరవపాళెం లో జరిగిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఎస్ శ్రీనివాసులు రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సీ వెంకటయ్య, నాయకులు కే కస్తూర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, ఆనందకుమార్ రెడ్డి, శ్రీహరిరెడ్డి, సుబ్బయ్య, చెంచయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే విప్లవాత్మక అభివృద్ధి

దక్కిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో విప్లవాత్మక అభివృద్ధి జరుగుతోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని డీ వడ్డిపల్లె సచివాలయంలో ఏపీ వై నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డీ వడ్డిపల్లె సచివాలయంలో నాలుగున్నర ఏళ్లలో సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.10.50 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి బోర్డులను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జీ రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ రీజినల్ మాజీ చైర్మన్ సీహెచ్ శంకరరెడ్డి, సర్పంచ్ వీ చెంచమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఎస్ చెంచయ్య, మాజీ ఎంపీపీ వీ చెంచయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు వీ పెంచలయ్య, డీ రవీంద్రారెడ్డి, డీపీ యాదవ్, ఘట్టమనేని శ్రీనివాసులునాయుడు, ఎం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: మండలంలోని బల్లవోలులో జరిగిన ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, సర్పంచ్ డీ మంజులమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఎం సరిత, జేసీఎస్ మండల కన్వీనర్ వీ మనోజ్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఎం అమరనాథ్‌రెడ్డి, డీ చంద్రశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వీ ప్రభాకర్ పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మండల కేంద్రం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం రవికుమార్, సర్పంచ్ వీ శారద, జే సీఎస్ మండల కన్వీనర్ జీ శ్రీనివాసులురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు జీ శివకుమార్, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ శివకుమార్, అనిల్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, ఈశ్వరయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

అన్నమేడులో..

నాయుడుపేట: మండలంలోని అన్నమేడు సచివాలయం పరిధిలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే వెంకటరమణా రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఓ కిషోర్‌యాదవ్, ఎస్ ప్రసన్నకుమార్‌రెడ్డి, రఘు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బంగారంపేటలో..

పెళ్లకూరు: మండలంలోని బంగారంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, తహసీల్దార్ రామయ్య, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏఓ ప్రవీణ, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, జేసీఎస్ రఘునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు కుమారస్వామి, నాయకులు అమరేంద్రరెడ్డి, మోహన్, సత్యనారాయణరాజు, చెంగయ్య, చంద్రయ్య, బాలు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మేనిపాడులో..

ఓజిలి: మండలంలోని ఆర్మేనిపాడు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రజనీకాంత్, ఎంపీపీ అరుణారెడ్డి, వైస్ ఎంపీపీ ప్రసాద్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ సభ్యుడు రఘురామరాజు, సర్పంచ్ పోలయ్య, ఉప సర్పంచ్ సుకుమార్‌రాజు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటసుబ్బరాజు, వామనరాజు, రామచంద్రరాజు, మహేంద్రా, వేణురెడ్డి పాల్గొన్నారు.

మదరమిట్టలో..

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని ఆబాక పంచాయతీ మదరమిట్టలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు శారద, చిన్నరాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ సీ సత్యనారాయణ, కౌన్సిలర్ ఎం రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏ రమేష్‌రెడ్డి, జే వేణు, సీ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మూరులో..

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, అర్బన్ జేసీఎస్ చైర్మన్ సీహెచ్ కుమార్, నాయకులు కే మోహన్ రెడ్డి, కే జయరామయ్య, బీ మల్లికార్జునరెడ్డి, జీ సిద్ధయ్య, చంద్రమౌళి రెడ్డి, ముత్యాల రెడ్డి, పీ హరిబాబు ఏ లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీవీపాళెంలో..

తడ: మండలంలోని బీవీపాళెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ ఆమోసుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కే ఆర్ముగం, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, సర్పంచ్ గీత ప్రకాష్, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు జీ రత్నం, చిన్నప్పన్, వాసుమొదలియార్, ప్రకాష్, శశికుమార్, శివకుమార్, తిరుమలైరెడ్డి, రమేష్, అనిష్, కుమార్, ఏలయ్య, రాజేంద్ర పాల్గొన్నారు.

అలిమిలిలో..

దక్కిలి (బాలాయపల్లె): మండలంలోని అలిమిలి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వీ కార్తీక్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బాబిచౌదరి, వైస్సార్‌సీపీ నాయకులు శంకరయ్య, బాబురెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పీ దయాకర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డీ నారాయణరెడ్డి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు వీ రవీంద్రారెడ్డి, ఎంపీపీ ప్రసన్న, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గౌరి, సర్పంచ్ జయమ్మ, సచివాలయ కన్వీనర్లు పిచ్చిరెడ్డి, రమణయ్య, ఆరీఫా, వైఎస్సార్‌సీపీ నాయకులు శశిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ, సర్పంచ్ పెంచలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఎం యజ్ఞపవన్ పాల్గొన్నారు.

నీచ రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు

చిల్లకూరు: నీచ రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు అని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. చిల్లకూరు సచివాలయంలో గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అనురాధ, ఎం శ్రీనివాసులు, అనుదీప్, కమృద్దీన్, వీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తిప్పవరప్పాడు గ్రామంలో..

గూడూరురూరల్ : మండలంలోని తిప్పవరప్పాడు గ్రామంలో జరిగిన ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, నాయకుడు సునీల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇంద్రాణి, సర్పంచ్‌లు బేబి రోహిణి, వెంకటేశ్వర్లు, కే గోవర్ధన్, డీ కృష్ణారెడ్డి, వేణురెడ్డి, మహేంద్రయాదవ్, ఏ వెంకటేశ్వర్లు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

చెలికంపాడులో..

వెంకటగిరిరూరల్: మండలంలోని చెలికంపాడులో జరిగిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ కే శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు వెంకటరమణమ్మ, రమణయ్య, ఎంపీటీసీ సభ్యురాలు సుమతి పాల్గొన్నారు.

బంగారుపేటలో..

వెంకటగిరి పట్టణంలోని బంగారుపేటలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పార్టీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాలయ్య, విప్ పూజారి లక్ష్మి, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు సుబ్బారావు, వహిద, శంకరయ్య, శ్రీనివాసులు, ప్రభావతి, నాయకులు వీ కృష్ణయ్య, కాంతారావు, ఎం శ్రీనివాసులు, శివ, నాగరాజు, సీహెచ్ మురళి పాల్గొన్నారు.


చిల్లకూరు: బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


సైదాపురం: మాట్లాడుతున్న రవికుమార్


పెళ్లకూరు: మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి


ఓజిలి: బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అరుణారెడ్డి


సూళ్లూరుపేట రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ


తడ: బోర్డు ఆవిష్కరిస్తున్న నేతలు


రాపూరు: బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కలువాయి: బ్రోచర్లను అందజేస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి తదితరులు


నాయుడుపేట: అన్నమేడులో పథకాలపై ప్రచారం చేస్తున్న నేతలు


నాయుడుపేటటౌన్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక


దక్కిలి: జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి


వెంకటగిరి రూరల్: పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ

క్లుప్తంగా

నేడు జగనన్నకు చెబుదాం

సైదాపురం : మండల కేంద్రంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం (స్పందన)కార్యక్రమం జరుగుతుందని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందన్నారు.

ఆర్థిక సాయం

చిల్లకూరు: గూడూరు జాతీయ రహదారి సమీపంలో ఉన్న కాశీ లేఅవుట్‌లో నిర్మించనున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి చిల్లకూరుకు చెందిన ఎన్ సుబ్బారావు రూ.50 వేలు విరాళం ఇచ్చారు. గురువారం అయ్యప్ప మాలాధారణ సందర్భంగా ఆయన ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేశారు.

పోపూరికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పరామర్శ

ఓజిలి: మండలంలోని కురుగొండ గ్రామానికి చెందిన పోపూరి సుమంత్ సాయికిరణ్, సుభాష్ క్రాంతి కిరణ్‌ను సీపీఐ రాష్ట్రకార్యదర్శి కే నారాయణ గురువారం పరామర్శించారు. సుమంత్ సాయికిరణ్ తండ్రి శివకోటేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందడంతో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించండి


డీఆర్ఎంకు వినతిపత్రం అందజేస్తున్న శ్యామ్‌యాదవ్

గూడూరురూరల్ : సౌత్‌సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డీఆర్‌యూసీసీ సభ్యుడు శ్యామ్ యాదవ్ గురువారం విజయవాడలోని రైల్వే మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్‌లో 132వ డీఆర్‌యూసీసీ సమావేశం నిర్వహించారు. గూడూరు రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతులు, అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే గూడూరు రైల్వేస్టేషన్‌లో వందే భారత్ రైలుకు స్టాపింగ్ ఇవ్వాలని డీఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు.

ఆడుదాం ఆంధ్రపై శిక్షణ

రాపూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడలపై గురువారం రాపూరు మండల పరిషత్‌లో కార్యాలయంలో మండలంలోని వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వచ్చేనెలలో ప్రారంభం కానున్న క్రీడలకు సచివాలయం నుంచి 10 మంది వలంటీర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. వీరంతా గ్రామంలోని 15ఏళ్ల పైన క్రీడాకారులను ఎంపిక చేసి, పీఈటీల సహకారంతో ఆటలపోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ భాస్కర్‌రావు, పీఈటీలు రమేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులకు టౌన్ ప్లానింగ్‌పై..

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి ప్రభుత్వ విధివిధానాలపై గురువారం నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు వార్డు ప్లానింగ్ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం రాష్ట్ర రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని, పలు అంశాలపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్త భవనాలకు ఇచ్చే అనుమతులు, లేఅవుట్లకు సంబంధించి నిబంధనలు, అనధికార కట్టడాలపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.కమిషనర్ శ్రీనివాసులు, టీపీఓ శాంతి పాల్గొన్నారు.

సంక్షేమం జగన్‌తోనే సాధ్యం


పల్లూరులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని, అందుకు ఏపీకి జగన్ కావాలని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం పుత్తూరు మున్సిపాలిటీ ఒకటో వార్డు పల్లూరు, రూరల్ పరిధిలోని గోపాలకృష్ణాపురం అర్బన్, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు శంకర్, గోవిందస్వామిరెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సీఎం కాగానే రాష్ట్రంలో సంక్షేమ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు.

పేకాటరాయుళ్ల అరెస్టు


పేకాటరాయుళ్ల అరెస్టు చూపుతున్న సీఐ

నాయుడుపేటటౌన్: పట్టణంలోని స్వర్ణముఖి నది కాజ్‌వే వద్ద పేకాట స్థావరంపై ఎస్ఈబీ సీఐ ఆర్‌యూవీఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం దాడులు చేసి, ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. స్వర్ణముఖి నది కాజ్‌వే వద్ద జరుగుతున్న పేకాట స్థావరంపై ఎస్ఈబీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సీఐతోపాటు పోలీసులు మారు వేషా ల్లో పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న నాయుడుపేటకు చెందిన ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.12,270 నగదు, మూడు బైక్‌లు, 5 సెల్‌ఫోన్‌లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


మాట్లాడుతున్న జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం


నాయుడుపేట: మాట్లాడుతున్న న్యాయమూర్తి సంయుక్త తదితరులు

గూడూరురూరల్: ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం సూచించారు. లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా గురువారం గూడూరులోని కోర్టు హాల్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి సంవత్సరం నవంబరు 9వ తేదీన లీగల్ సర్వీసెస్ డేను నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని, చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

నాయుడుపేట: భారత రాజ్యాంగంలో రూపొందించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి పీ సంయుక్త సూచించారు. సీవీ రామన్ డిగ్రీ కళాశాలలో గురువారం లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. న్యాయ పరమైన సలహాలతో పాటు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ స్వాతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీఎస్‌కే కిషోర్, న్యాయవాదులు వీ పార్థసారథిరెడ్డి, ఎం సోమశేఖర్, సీహెచ్ కుమార్, చెంచుకృష్ణయ్య, హరినాథ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ జీ కిషోర్, కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

పెళ్లకూరు: మండలంలోని పునబాక గ్రామానికి చెందిన నీలం యశోదమ్మకు గురువారం వైఎ స్సార్ బీమా పథకం కింద రూ.10 వేలు నగదును ఎంపీపీ శేఖర్‌రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన నీలం రాధయ్య (55)ఇటీవల చెరువులో మునిగి మృతి చెందాడు. దీంతో వైఎస్సార్ బీమా పథకం కింద అడ్వాన్స్ పేమెంట్ రూ.10 వేలు అందజేశారు. ఎంపీడీఓ సురేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీటీసీ సభ్య డు కుమారస్వామి, నేతలు ఎన్ లింగమనాయు డు, కృష్ణయ్య, బాలరాజు, గోపాలయ్య పాల్గొన్నారు.

మోటార్ల దొంగల అరెస్ట్

వాకాడు: మండలంలో పలు గ్రామాల్లో మోటార్ల చోరీ కేసులకు సంబంధించి ఇద్దరిని అరెస్టు చేశారు. ఎస్ఐ కథనం మేరకు.. గురువారం గొల్లపాళెం వద్ద పొలాల్లో అనుమానా స్పదంగా తిరుగుతున్న ఇద్దరిని రైతులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. విచారణలో వీరు చిట్టమూరు మండలం జలపెద్దిపాళెంకు చెందిన మురళి, ప్రసన్నగా గుర్తించారు. వ్యవసాయ మోటార్లను చోరీ చేస్తున్నట్లు వారు అంగీకరించారు. వారిపై కేసు నమోదు చేసి, అరెస్టు చూపారు.

ఎన్‌సీసీతో దేశభక్తి



విద్యార్థులను అభినందిస్తున్న లెఫ్టినెంట్ కమాండర్

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలోని ఎన్‌సీసీ నావల్ యూనిట్‌ను గురువారం లెఫ్టినెంట్ కమాండర్ వినయ్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమికస్థాయిలో ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎన్‌సీసీతో దేశభక్తి, క్రమశిక్షణ అలవడుతాయన్నారు. ఈ ఏడాది ఎన్‌సీసీ నావల్ ప్రీ ఆర్డీసీ క్యాంప్‌నకు ఎంపికైన ఐదుగురికి ఎన్‌బీకేఆర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, పీడీ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా క్లయింటు శ్రీ **బందిలి శీనయ్య** తండ్రి గిల్లయ్య క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు **O.S.No.6/2021** గల దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో **I.A.No. 19/2021** గల పిటీషను కూడా దాఖలు చేసి కోర్టు వారి నుండి షెడ్యూలు ఆస్తి మీద ఎటువంటి లావాదేవీలు జరపకుండా ఇంజంక్షను ఆర్డరు పొందియున్నారు. కావున షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవ్వరేని ఎటువంటి లావాదేవీలు జరిపినను అవి ఎంతమాత్రము చెల్లనేరవు మరియు నా క్లయింటుకి బద్ధగించవని ఈ నోటీసు ద్వారా తెలియజేయుటమైనది.

ఆస్తి షెడ్యూలు

తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట సబ్‌రి., తడ రెవెన్యూ మండలం, తడ కండ్రిగ గ్రామం **NH-5** కు తూర్పున గల సర్వే నెం.**126-1** రు లో యం0-20 ట్లు లేక 0-08 హెక్టార్లు ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : రైల్వే కాంపౌండు గోడ, **దక్షిణం :** పాల గోపీనాథ్ మరియు పాల మధు గార్ల భూమి, **పడమర : NH-16**, **ఉత్తరం :** నా తాలూకు ఖాళీ స్థలము. ఈ హద్దులలోని యం0-20 ట్లు లేక 0-08 హెక్టార్ల ఖాళీ స్థలము యావత్తు రుజిమెంటు హక్కులతో.

అరిగెల నాగేంద్రసాయి B.A., B.L., అడ్వకేటు, నెల్లూరు. సెల్: 98661 87036

సీఎం జగన్ చరిత్ర సృష్టించారు


బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి, గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి చరిత్ర సృష్టించారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆరో వార్డు ఎన్టీఆర్ కాలనీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంతంలోని ప్రతి గడప గడపకు వెళ్లిన నేదురుమల్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే సంక్షేమపథకాల నగదు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేసి, సుపరిపాలనకు శ్రీకారం చుట్టారన్నారు. రానున్న ఎన్నికల దృష్టిలో ఉంచుకోని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడా జానకిరామయ్య, వైస్ చైర్మన్ బాలయ్య, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు నారాయణ, వహిద, నేతలు హరినాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో 'మా నమ్మకం నువ్వే జగన్'


కల్లూరులో కరపత్రం అందజేస్తున్న నాయకులు

దొరవారిసత్రం: మండలంలోని కల్లూరులో అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంపై సచివాలయం వద్ద గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖ అధికారులు మాట్లాడుతూ కల్లూరు సచివాలయం పరిధిలో ఇప్పటివరకు వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ద్వారా 8,464 లబ్ధిదారులకు రూ.22,31,58,460 అందించినట్లు వివరించారు. అనంతరం పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా?లేదా అన్న విషయంపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి, ఎంపీడీఓ రఘురామయ్య, సీసీ ఉషా, పంచాయతీ కార్యదర్శి ఖాదర్‌మస్తాన్, ఎంపీటీసీ సభ్యురాలు రేవతి, నాయకులు పురుషోత్తం, బాబునాయుడు పాల్గొన్నారు.